

## ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

**ఆదాయం: 8 వ్యయం: 11**

**రాజపూజ్యం: 6 అవమానం: 3**

**చైత్రం:** ప్రారంభించిన పనులు శ్రద్ధగా పూర్తిచేస్తారు. డబ్బు విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయి. రావలసిన సొమ్ము వివాదాలతో చేతికి అందుతుంది. కుటుంబంలో పెద్దల సహకారం లభిస్తుంది. వాహన మూలకంగా ధన వ్యయం.

**వైశాఖం:** వృత్తిలో సంతృప్తి లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. స్నేహితులు, బంధువుల వల్ల పనులు నెరవేరుతాయి. అన్నదమ్ముల సహకారం లభిస్తుంది. విద్యార్థులు చదువులో సత్ఫలితాలు సాధిస్తారు.

**జ్యేష్ఠం:** అనవసరమైన వివాదాల జోలికి వెళ్లొద్దు. దూర ప్రయాణాలు తగ్గించుకోవడం మంచిది. ఉద్యోగులు ఆఫీసులో సంయమనం పాటించడం అవసరం. ఖర్చులను నియంత్రించండి.

**ఆషాఢం:** ప్రారంభించిన పనులు త్వరగా పూర్తవుతాయి. పట్టుదలతో ప్రయత్నించండి. వాహనాల వల్ల ధన వ్యయ సూచన. సంయమనంతో నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది. అధికారుల ఆదరణ లభిస్తుంది.

**అధిక-నిజ శ్రావణం:** కుటుంబంతో సంతృప్తిగా ఉంటారు. వివాహాది శుభ కార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారుల అండదండలు లభిస్తాయి. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అన్నిటా విజయం పొందుతారు.

**భాద్రపదం:** ఆర్థికంగా కలిసివస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. రావలసిన డబ్బు చేతికి అందడంతో రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**ఆశ్వయుజం:** ఈ నెల సత్ఫలితాలు ఉన్నాయి. బంధువుల రాకతో ఖర్చు పెరిగినా, సంతోషం పొందుతారు. సమయానికి డబ్బు అందుతుంది. ఉద్యోగులకు గౌరవ మర్యాదలు పెరుగుతాయి. వ్యాపారం లాభదాయకంగా ఉంటుంది.

**కార్తికం:** కుటుంబసభ్యుల సహకారం లభిస్తుంది. అనవసరమైన వివాదాల జోలికి వెళ్లొద్దు. ఆత్మీయుల తోడ్పాటుతో చాలా పనులు నెరవేరుతాయి. ఉద్యోగంలో సంతృప్తి. శుభకార్య ప్రయత్నాలు సఫలం అవుతాయి.

**మార్గశిరం:** ఆటంకాలు ఎదురైనా చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఆదాయం స్థిరంగా ఉంటుంది. బంధువులతో భేదాభిప్రాయాలు రావచ్చు. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించండి.

**పుష్యం:** ప్రారంభించిన పనులు పూర్తి చేయడానికి చిత్తశుద్ధి అవసరం. భార్యాపిల్లలతో చర్చించి నిర్ణయాలు తీసుకోండి. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం. ఒప్పందాల విషయంలో సంయమనంతో వ్యవహరించండి.

**మాఘం:** బంధువర్గంతో వైషమ్యాలు తలెత్తవచ్చు. రావలసిన డబ్బు చేతికి అందినా, వృథా ఖర్చులు తగ్గించుకోవడం అవసరం. ప్రయాణాల వల్ల అలసట, వృథా కాలయాపన గోచరిస్తున్నది. విద్యార్థులకు మంచి కాలం.

**ఫాల్గుణం:** పనిభారం పెరిగినా సంయమనంతో వ్యవహరిస్తారు. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సాంస్కృతిక, ధార్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారు. భూలావాదేవీల్లో అనుకూలత ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల పనులు ఆలస్యం అవుతాయి.

* గురువు, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. దత్తాత్రేయస్వామి ఆరాధన వల్ల గురు అనుగ్రహం పొందవచ్చు. తరచూ మంగళవారాలు సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని సందర్శించండి.



## మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

**ఆదాయం: 11 వ్యయం: 5**

**రాజపూజ్యం: 2 అవమానం: 6**

**చైత్రం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంది. రావలసిన సొమ్ము చేతికి అందుతుంది. కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది. ఉద్యోగులకు మంచి కాలం. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వ్యాపారం బాగున్నా, వినియోగదారులతో ఇబ్బందులు ఉండవచ్చు.

**వైశాఖం:** ఆదాయంలో హెచ్చుతగ్గులు ఉన్నా శుభకార్యాలకు ఖర్చు చేస్తారు. వృత్తిలో సంతృప్తి పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. వ్యాపార విస్తరణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తవచ్చు.

**జ్యేష్ఠం:** శుభకార్య ప్రయత్నాలు కలిసివస్తాయి. బంధుమిత్రులతో సత్సంబంధాలు ఉంటాయి. వాహనాలు, భూలావాదేవీల్లో ఆచితూచి అడుగేయండి. పలుకుబడి పెరుగుతుంది. ఆదాయం స్థిరంగా ఉన్నా.. అనుకోని ఖర్చులు తప్పవు.

**ఆషాఢం:** అనవసరమైన విషయాల వల్ల ఆందోళన చెందుతారు. మిత్రులతో విభేదాలు తలెత్తవచ్చు. ఒప్పందాలు కలిసివస్తాయి. ప్రయాణాల వల్ల వృథా ఖర్చులు పెరుగుతాయి. స్వశక్తిని నమ్ముకోండి.

**అధిక-నిజ శ్రావణం:** ప్రారంభించిన పనులు సంయమనంతో పూర్తి చేయాలి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబ సౌఖ్యం పొందుతారు. భూలావాదేవీల నిర్ణయాల్లో తొందరపాటు తగదు.

**భాద్రపదం:** స్నేహితులు, ఆత్మీయుల సహకారం లభిస్తుంది. మంచి పనుల కోసం డబ్బు ఖర్చవుతుంది. ఉత్సాహంతో పనులు చేస్తారు. సహోద్యోగుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు మంచి సమయం.

**ఆశ్వయుజం:** వృథా ఖర్చుల వల్ల ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. సర్దుబాట్లు చేసుకోవాల్సి రావచ్చు. కుటుంబసభ్యుల సహకారం లభిస్తుంది. గృహ నిర్మాణ పనులు ముందుకు సాగుతాయి.

**కార్తికం:** ఉద్యోగులు సంతృప్తికరమైన ఫలితాలు సాధిస్తారు. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. ఆదాయంలో హెచ్చుతగ్గులున్నా ఆ ప్రభావం ఉండదు. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి.

**మార్గశిరం:** ప్రారంభించిన పనులను శ్రద్ధతో పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. ఆదాయం క్రమేపీ పెరుగుతుంది. కొత్త పనులు తలపెడతారు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

**పుష్యం:** ప్రారంభించిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు. కుటుంబ పెద్దలతో అభిప్రాయ భేదాలు రావచ్చు. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. విద్యార్థులు పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మాఘం:** ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా వ్యవహరించండి. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగంలో సంతృప్తి ఉంటుంది. అనవసరమైన ఖర్చుల వల్ల ముఖ్యమైన పనులు వాయిదా వేయాల్సి రావచ్చు. ధార్మిక కార్యక్రమాలకు హాజరవుతారు.

**ఫాల్గుణం:** ఖర్చులు పెరుగుతాయి. ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించుకోవాలి. నియంత్రణపై మనసు నిలపాలి. పని భారం పెరుగుతుంది. ప్రయాణాల వల్ల అలసట కలుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

* గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. ఆంజనేయస్వామి ఆరాధన వల్ల ఏల్నాటి శని ప్రభావం నుంచి బయటపడొచ్చు. శక్తిమేరకు బీదసాదలకు దానధర్మాలు చేయండి. శివారాధన వల్ల గురువు అనుగ్రహం సిద్ధిస్తుంది.